ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** హర్యానాలోని జింద్ - సోనిపట్ మధ్య నడిచే భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ప్రారంభిస్తారు.

**2.** వాతావరణ మార్పుల సవాళ్లు ఎదురైనప్పటికీ, ఈ ఏడాది భారత్ ఆహార, ఉద్యాన ఉత్పత్తుల దిగుబడి రికార్డు స్థాయిలో నమోదు చేసిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

**3.** ఒడిశాలోని పవిత్ర పూరీ జగన్నాథుని రథయాత్ర అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది.

**4.** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది.

## REV EVE PM - HYDROGEN TRAIN

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు హర్యానా పర్యటనలో భాగంగా జింద్ - సోనిపట్ మధ్య నడిచే భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును ప్రారంభి స్తారు. రూపకల్పన , ఇంజనీరింగ్, అనుసంధానం చేయబడిన ఈ రైలు స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చే శారు. ఇది అధునాతన రైల్వే ఇంజనీరింగ్ రంగంలో మన దేశం సాధిస్తున్న ప్రగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ రైలు ప్రారంభంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న జర్మనీ , జపాన్, చైనా, అమెరికా వంటి

దేశాల సరసన భారత్ చేరింది. గంటకు 110 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించబడిన ఈ రైలు, ప్రస్తుతానికి గంటకు గరిష్టంగా 75 కిలో మీటర్ల వేగంతో నడుస్తుంది.

పది కోచ్‌ల సామర్థ్యంతో రూపొందించబడిన ఈ భారతదేశపు హైడ్రోజన్ రైలు , ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయబడిన అత్యంత పొడవైన హైడ్రోజన్ ప్యాసింజర్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఇది 3,200 హార్స్ పవర్ ప్రొపల్షన్ సిస్టమ్‌తో నడుస్తుంది. ప్రయాణికుల భద్రత కోసం ఈ రైలులో హైడ్రోజన్ లీకేజీలు , వేడి, మంటలు, పొగను గుర్తించగల మల్టీ-లేయర్ భద్రతా వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశారు.

NSD

**CHOUHAN - AGRICULTURE**

వాతావరణ మార్పుల వంటి అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ , ఈ ఏడాది భారతదేశం 376 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు , 377 మిలియన్ టన్నుల ఉద్యానవన ఉత్పత్తుల దిగుబడితో సరికొత్త రికార్డును నమోదు చేసిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రస్తుతం శాస్త్రవేత్తలు నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులతో కలిసి పనిచేస్తున్నారని వివరించారు. 'ఖేత్ బచావో అభియాన్ ' కింద సుమారు 1,657 శాస్త్రవేత్తల బృందాలు దేశ వ్యాప్తంగా 728 జిల్లాల్లో పర్యటించాయని, ముఖ్యంగా ఎల్ నినో ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో దాదాపు ఒక కోటి మంది రైతులతో మమేకమై వారికి అవసరమైన సలహాలు అందించాయని తెలిపారు. మిషన్ ఐసీఏఆర్-100 కింద ప్రభుత్వం '100 యంగ్ సైంటిస్ట్స్ గ్రామ్ ఛాలెంజ్' కార్యక్రమాన్ని ప్రారంభించనుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ పోటీలో భాగంగా యువ శాస్త్రవేత్తలు జాతీయ స్థాయిలో పోటీ పడుతూ ఏఐ , రోబోటిక్స్, ప్రిసిషన్ అగ్రికల్చర్, క్లైమేట్-స్మార్ట్ అగ్రికల్చర్ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాలలో సరికొత్త ఆవిష్కరణలు చేస్తారని ఆయన పేర్కొన్నారు.

NSD

## UDAN

రానున్న 10 ఏళ్లలో ఉడాన్ పథకం తదుపరి దశ ద్వారా 120 కొత్త ప్రాంతాలకు విమాన కనెక్టివిటీని పెంపొందించడం, అలాగే నాలుగు కోట్ల మంది ప్రయాణించేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన వర్క్ షాప్‌ను ఉద్దేశించి నాయుడు మాట్లాడుతూ... సవరించిన ఈ పథకం కింద వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ అర్హతను విస్తరించినట్లు , విమానయాన సంస్థలకు ఇచ్చే మద్దతును మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలకు పెంచినట్లు , అలాగే ఎంపిక చేసిన టైర్- 2, టైర్-3 విమానాశ్రయాలకు నిర్వహణ , సంరక్షణ మద్దతును ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. తదుపరి దశ కోసం ప్రభుత్వం గతంలోనే 29 వేల కోట్ల రూపాయల వ్యయాన్ని కేటాయించిందని , రాబోయే దశాబ్దంలో మరో 100 విమానాశ్రయాలు , 200 హెలిపోర్టులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన చెప్పారు.

NSD

## KERALAM-SABARI MALA

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ ద్వారాలు ఈ సాయంత్రం తెరుచుకున్నాయి. ఆలయం తెరిచిన మొదటి రోజు నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రధాన అర్చకుల సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి సాయంత్రం 5 గంటలకు గర్భగుడి తలుపులు తెరిచి , సంప్రదాయ దీపారాధన చేశారు. పొరుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన వారితో కలిపి పెద్ద సంఖ్యలో భక్తులు సన్నిధానానికి చేరుకున్నా రు. కర్కిడకం మాసం మొదటి రోజైన రేపు ఉదయం 5 గంటల నుండి ఆలయంలో ప్రత్యేక అనుష్ఠానాలు, నిత్య పూజలు ప్రారంభమవుతాయి. ఈ పూజా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగి, ఈనెల 21వ తేదీ వరకు జరుగుతాయి.

NSD

## MEA-JAIPUR

సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , రాజస్థాన్ ప్రభుత్వంతో కలిసి ఈరోజు జైపూర్‌లో 'విదేశ్ సంపర్క్ ' కార్యక్రమాన్ని నిర్వహించింది. విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీప్రియ రంగనాథన్ , అలాగే రాజస్థాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్ సంయుక్తంగా ఈ కార్యక్రమానికి సహ-అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రవాస భారతీయులతో సంబంధాలను పెంపొందించడం , విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం, సురక్షితమైన, నైతిక వలసలను ప్రోత్సహించడంతో పాటు వ్యాపార , పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు.

NSD

## REV EVE - ODISHA PURI RATH YATRA

ఒడిశాలోని పవిత్ర పూరీ జగన్నాథుని రథయాత్ర అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా సాగుతోంది. పవిత్రమైన పహండి బిజె , చేరా పహన్రా ఆచారాలు పూర్తయిన తర్వాత ఈ మధ్యాహ్నం జగన్నాథుడు , బలభద్రుడు, సుభద్ర దేవిల మూడు భారీ రథాల ను లాగే కార్యక్రమం ప్రారంభమైంది. శంఖనాదాలు, వేద మంత్రోచ్ఛారణలు, జై జగన్నాథ్ నినాదాల మధ్య లక్షలాది మంది భక్తులు ఈ భారీ చెక్క రథాలను బడా దండా మార్గం గుండా శ్రీ గుండిచా ఆలయం వైపు లాగుతున్నారు. ఈ ప్రపంచ ప్రసిద్ధ ఉత్సవం ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా సాగేందుకు వీలుగా విస్తృత భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణ, అత్యవసర సహాయక చర్యల ఏర్పాట్లను అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

NSD

## PURI RATH YATRA STAMPEDE

కాగా, గ్రాండ్ రోడ్ మార్గంలో జగన్నాథుడు , బలభద్రుడు, సుభద్ర దేవిల రథాలను లాగేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఒక భక్తుడు ప్రాణాలు కోల్పోగా , పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించాయి. ప్రస్తుతం వారికి ఆసుపత్రులలో చికిత్స అందుతోంది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యంత్రాంగం , పోలీసులు, అగ్నిమాపక సేవల సిబ్బంది , వైద్య సిబ్బంది వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. రథయాత్రలో జరిగిన ఈ ప్రాణనష్టం పట్ల ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ తీవ్ర దిగ్భ్రాంతిని , సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు.

NSD

**UKRAINE- NEW PRIME MINISTER**

ప్రభుత్వ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉక్రెయిన్ పార్లమెంట్ ఈరోజు సెర్హి కొరెట్స్కీ ని ఆ దేశ నూతన ప్రధానమంత్రిగా ఆమోదించింది. ఇంధన రంగంలో కొరెట్స్కీకి ఉన్న అనుభవాన్ని ప్రస్తావిస్తూ, అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఆయన పేరును ప్రతిపాదించారు. కొరెట్స్కీ మే 2025 నుండి ఉక్రెయిన్ జాతీయ చమురు , గ్యాస్ సంస్థ- 'నాఫ్టోగాజ్' సీఈఓగా సేవలందిస్తున్నారు. కేవలం ఆరు నెలల పదవీకాలం తర్వాత రక్షణ మంత్రి మైఖైలో ఫెడోరోవ్‌ను పదవి నుంచి తొలగిస్తూ అధ్యక్షుడు జెలెన్స్కీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వందలాది మంది నిరసనకారులు పార్లమెంట్ వెలుపల గుమిగూడిన తరుణంలో ఈ నియామకం జరిగింది. ఒక వైపు యుద్ధం కొనసాగుతున్ ఈ కాలంలో ఈ నిర్ణయం సైనిక సంస్కరణలకు ఆటంకం కలిగించవచ్చని విమర్శకులు హెచ్చరిస్తున్నారు.

NSD

**EVE CRICKET ODI**

పురుషుల వన్డే క్రికెట్‌లో భాగంగా కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. కడపటి వార్తలు అందే సమయానికి భారత్ 1 8 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 104 పరుగులతో ఆడుతోంది. అనారోగ్యం కారణంగా భారత వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్‌కు దూరం కాగా , అతని స్థానంలో ఇషాన్ కిషన్ తుది జట్టులోకి వచ్చాడు. మంగళవారం బర్మింగ్‌హామ్‌లో జరిగిన మొదటి వన్డేలో భారత్ 6 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో ముందంజలో ఉంది.

NSD

## IMD - RAINFALL

రానున్న ఏడు రోజుల్లో తూర్పు , ఈశాన్య భారత్ , తూర్పు ఉత్తర ప్రదేశ్ , అలాగే పశ్చిమ హిమాలయ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా ఒడిశాలో ఈరోజు అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు హిమాచల్ ప్రదేశ్ , జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాలలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, రేపటి వరకు కోస్తా ఆంధ్రప్రదేశ్ , రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో వడగాల్పుల తీవ్రత కొనసాగే అవకాశం ఉంది.

NSD

## INDIA - SOCIAL PROTECTION

భారతదేశం సామాజిక భద్రతా పరిధిలో సరికొత్త మైలురాయిని అధిగమిస్తూ వంద కోట్ల మార్కును దాటింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సామాజిక భద్రతా కల్పన అద్భుతంగా విస్తరించిందని కేంద్ర కార్మిక , ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. 2015 సంవత్సరంలో కేవలం 19

శాతంగా ఉన్న సామాజిక భద్రతా పరిధి , 2026 నాటికి ఏకంగా 68.4 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు.

NSD

**SANJIO EP-II 16.07.2026**
**UKRAINE- NEW PRIME MINISTER**

Ukraine's parliament today approved Serhii Koretskyi, as the country's new prime minister, as part of a major government reshuffle. President Volodymyr Zelenskyy nominated Koretskyi, citing his record in the energy sector and arguing that he was best placed to help prepare Ukraine for another wartime winter. Koretskyi had been serving as CEO of Naftogaz, Ukraine's national oil and gas company, since May 2025. The appointment came as hundreds of protesters gathered outside parliament to oppose President Zelenskyy's dismissal of Defence Minister Mykhailo Fedorov after just six months in office. Critics warned that the move could disrupt military reforms while the war continues.

**<<<>>> MANISH DEEP/PTI/1618**

**SANJIO EP-I 16.07.2026**
**IMD - RAINFALL**

India Meteorological Department (IMD) has forecast enhanced rainfall activity with heavy to very heavy falls over East and Northeast India, East Uttar Pradesh and Western Himalayan Region during the next 7 days. Isolated extremely heavy rainfall is also likely to prevail over Odisha today. The Weather Department said that Himachal Pradesh, Jammu and Kashmir and Ladakh are expected to experience isolated to scattered rainfall tomorrow. According to IMD, similar conditions will also prevail over Delhi, Haryana, Chandigarh and Punjab during the next three to four days and Rajasthan till 22$^{nd}$ of this month. It has predicted subdued rainfall activity over West Central and South Peninsular India during the next 7 days and over the plains of northwest India during the next 3 days.

Meanwhile, Coastal Andhra Pradesh, Rayalaseema, Tamil Nadu, Puducherry and Karaikal are expected to experience heat wave conditions till tomorrow, while hot and humid weather conditions are likely to prevail over

Delhi, Haryana, Chandigarh and Punjab till 18th of this month. The Met Department has also advised fishermen not to venture into the southwest Arabian Sea till 21st of July, and into some parts of the south Bay of Bengal and adjoining areas during the next two days.

**<><>SAUMYA/AMAN/1621**

**SANJIO EP-1 16/07/2026**

**REV EVE PM - HYDROGEN TRAIN**

Prime Minister **Narendra Modi** will flag off India's first Hydrogen train between Jind and Sonipat at Jind railway station tomorrow during his visit to Haryana.Designed, engineered and integrated in India, the train has been developed using indigenous technology, reflecting the country's growing capabilities in advanced railway engineering. With the introduction of this train, India joins the select group of countries that have operational hydrogen-powered trains. These include Germany, Japan, China and the United States. The train has been designed to run at a speed of 110 kilometer per hour but on this section, it will operate at a maximum speed of 75 kilometer per hour.

**( Voicecast- Anand Kumar)**

***India's hydrogen train features a 10-coach configuration, making it among the longest hydrogen-powered passenger trains developed so far. It is powered by a 3,200 Horse Power propulsion system, making it one of the most powerful hydrogen-powered trainsets in operation. The train is powered by hydrogen fuel cell technology, which converts hydrogen into electricity to propel the train. The process produces only water vapour as a by-product, resulting in zero carbon emissions during operation. Unlike conventional electric trains, they do not require continuous overhead electrification infrastructure, as electricity is generated onboard through hydrogen fuel cells, making them a clean and efficient solution. The use of green hydrogen also reduces dependence on electricity generated from fossil fuel-based thermal power plants, supporting India's transition to sustainable transport. The train is equipped with multi-layer safety systems capable of detecting hydrogen leaks, heat, flames and smoke. Anand Kumar for Akashvani News, Delhi***

**<><> Anand/1729**

**SANJIO EP-II 16.07.2026**

**EVE CRICKET ODI**

In Men's Cricket, India were .......... for ......... in ........... overs against hosts England in second One-Day International of 3-match series at Sophia Gardens, Cardiff, when reports last came in. Earlier, England skipper Harry Brook won the toss and opted to field. India will be missing wicketkeeper-batter KL Rahul due to illness as Ishan Kishan comes into the playing eleven in his place. England dropped pacer Josh Tongue and spinner Liam Dawson to include pacers Saqib Mahmood and Gus Atkinson in the side.

India had defeated England by six wickets in first One-Day in Birmingham on Tuesday.

The third ODI will be played at Lord's Cricket Ground in London on Sunday. **<><><> PARAS/NET/CB/1735**

**SANJIO EP-I 16.07.2026**

**CHOUHAN - AGRICULTURE**

Union Agriculture and Farmer Welfare Minister Shivraj Singh Chouhan has said that India has recorded a production of 376 million tonnes of food grains and 377 million tonnes of horticultural produce this year despite challenges like climate change. Addressing a press conference in New Delhi, Mr Chouhan said that the scientists are now going directly to the fields to work alongside the farmers. He highlighted that under Khet Bachao Abhiyan, one thousand 657 scientific teams reached out to 728 districts, specifically those likely to be affected by El Niño and engaged with around one crore farmers.

(**Byte - Shivraj Singh Chouhan)**

The Minister said that government will launch the 100 Young Scientists Gram Challenge under the Mission ICAR-100. Mr Chouhan said, during this challenge the young scientists will compete at the national level to innovate in future-oriented fields such as artificial intelligence, robotics, precision agriculture, and climate-smart agriculture. He added that the Ministry will also develop 100 climate-smart villages that will serve as ideal models for climate-resilient, sustainable, and modern agriculture. The Minister informed that Indian Council of Agricultural Research has developed 386 improved varieties across 44 crops during the past year, of which 94 per cent are climate-resilient and 29 are biofortified.

**<><>DIPENDRA/1737**

**SANJIO:HC EP-I 16.07.2026**

**PURI RATH YATRA STAMPEDE**

One devotee lost his life and several others sustained injuries in a

stampede during the world-famous Rath Yatra in Puri today. The unfortunate incident occurred amid an unprecedented surge of devotees participating in the ceremonial pulling of the chariots of Lord Jagannath, Lord Balabhadra and Devi Subhadra along the Grand Road. The injured were immediately evacuated by emergency response teams and shifted to nearby hospitals, where they are undergoing treatment. The district administration, police, fire services and health personnel swiftly launched rescue and crowd-management operations to restore normalcy. Odisha Chief Minister Mohan Charan Majhi has expressed profound grief over the tragic loss of life and directed senior officials to ensure the best possible medical care for the injured.

**<<<>>> Prakash Dash, Bhubaneswar, MAIL, 1739**

**SANJIO DP-I 16-07-2026**

**MEA-JAIPUR**

Ministry of External Affairs (MEA) in collaboration with Rajasthan Government today, organized Videsh Sampark Programme in Jaipur as part of its outreach initiative with the States and Union Territories to strengthen cooperative federalism. The Programme was co-chaired Secretary (Consular, Passport and Visa, and Overseas Indian Affairs) Sripriya Ranganathan, and Rajasthan Chief Secretary, V. Srinivas, co-chaired the Videsh Sampark Programme.

The discussions focused upon strengthening coordination between MEA and the State Government of Rajasthan in the spirit of cooperative federalism to foster diaspora engagement, support to Indian students abroad, and promote safe and ethical migration and to promote trade and investment ties. Deliberations also covered Ministry's initiatives relating to consular, passport, and visa services; collaborative efforts to promote safe and legal migration and mobility; and opportunities to enhance business, investment, employment, and international engagement for the State.

**<<<>>> PRIYA/1802**

**SANJIO:HC EP-I 16.07.2026**

**KERALAM-SABARI MALA**

In Keralam, the hill shrine of Sabari Mala opened this evening for the monthly pujas of the Malayalam month of Karkidakam, witnessing a massive rush of pilgrims from the very first day. The sanctum sanctorum was opened at 5:00 PM by Head Priest in the presence of Chief Priest, who then lit the ceremonial lamp. No special rituals or pujas were performed today. A heavy

influx of devotees, including a significant number from neighboring states, has been reported at the Sannidhanam.

Special rituals and regular pujas will commence at 5:00 AM tomorrow, the first day of Karkidakam and will continue until the temple closes on July 21.

**<><>Smithy M Palluruthy, Thiruvananthapuram, MAIL, 1759**

**SANJIO EP-I 16.07.2026**

**INDIA - SOCIAL PROTECTION**

India has crossed the one billion mark in Social Protection Coverage. In a social media post, Union Labour and Employment Minister Dr. Mansukh Mandaviya said that under the leadership of Prime Minister Narendra Modi, India's social protection coverage has expanded from 19 per cent in 2015 to 68.4 per cent in 2026, bringing more than one hundred crore citizens under the umbrella of social protection framework. He said this reflects the Modi government's commitment to Sabka Saath Sabka Vikas.

India’s social protection system has expanded significantly through various welfare programmes aimed at providing financial security, healthcare, and food assistance to millions. These initiatives have played a crucial role in improving livelihoods and reducing poverty across the country. India’s strides in expanding social protection reflect a strong commitment to inclusive welfare and economic security.

**<><>DIPENDRA/1638**

**BS DP-I 16.07.2026**

**NAIDU- UDAN**

Civil Aviation Minister Kinjarapu Ram Mohan Naidu today said that the next phase of the UDAN scheme aims to enhance connectivity to 120 new destinations and enable four crore passengers to travel over the next 10 years. Addressing a workshop on the next phase of UDAN in New Delhi, Mr Naidu said the revamped scheme expands eligibility for viability gap funding, extends support to airlines from three years to five years, and introduces operational and maintenance support for select Tier-2 and Tier-3 airports. He said that government had earlier earmarked an outlay of 29 thousand crore rupees for the next phase, with a target of developing 100 more airports and 200 heliports over the next decade. The Minister added that the next phase of UDAN will further promote Atmanirbhar Bharat by supporting indigenous

aircraft manufacturing, strengthening the Maintenance, Repair and Overhaul (MRO) ecosystem, generating employment, and boosting regional economic growth.

**(BYTE- NAIDU)**

**<><><> VISHNU/1404 HRS**